
# పతిపత్ని

సింగరాజు రామచంద్రమూర్తి



"కాఫీ అయిందే చంద్రవదనా?"

అనడిగాడు ముఖం కడుక్కుని టవలుతో తుడుచుకుంటూ లోపలికి వచ్చిన శేషగిరి.

"నన్నేం హేళన చేయనక్కరలేదు. తమరి ముఖం చూసుకోండి ముందు అద్దంలో అంది" అంది జానకి.

ఫెళ్ళున నవ్వాడు శేషగిరి. "ఓటి! పూర్వకాలం కథానాయికని ప్రసన్నురాలిని చేసుకోవాలంటే పైమాట ఒక్కటీ చాలు. ఒడిలో వాలేది, ఈనాడు సదరు చంద్రుడు కాఫీ కూడా పుట్టించలేకపోతున్నాడు.... అవుననావి చంద్రవదనా, పీటనా వేస్తావా కాసేపు కూర్చుంటాను."

కాఫీ ఇంకా కాలేదు. పూర్తవగానే పంపకేస్తను. అప్పటిదాకా పనికి అడ్డం రాకుండా అయిష్టం లేకపోయినా లాభం ఉండదు. అయినా మొగాళ్ళు హాయిగా ముందుగదిలో కూర్చుని పేపరు చదువుకోవాలిగాని వంటింటిచుట్టూ ఆడదాని పమిట పుచ్చుకు తిరగడమేమిటి. సిల్లీ!

"కరెక్టు. లోగడ రోజుల్లో అయితే "ఎప్పుడూ ఇంటిపట్టున ఉండకుండా తిరగడమే తిరగడం. మీ కాళ్ళకి దైవమో కడితే ఊరంతా దీపాలు వెలిగించవచ్చు" అనేదానివి .... ఇంట్లోనే ఉన్న దీపం ఎదుట కూర్చుంటామని మనసు పడితే ఇప్పుడీ నిరసనా! బాగానే ఉంది. అవును గాని చంద్ర...."

ఆ పేరుతో నన్నెందుకుటా పిలవడం? మీ మేనత్త కూతురు ఉందిగా. మీకు అదృష్టం బాగలేక పాపం దూరం అయిందిగాని...."

"ఆల్‌రైట్, ఆల్‌రైట్ అమ్మడూ. సంధి పత్రంమీద సంతకాలెడుతున్నాను. నిర్యుద్ధ ప్రకటన చేస్తాను. నిన్న చంద్రవదనా' అనను సరా!"

జానకి హుషారుపుంజుకుంది. వెన్నిచ్చి పారిపోతున్న శత్రువును తరిమినట్లు అవునండీ. పాపం మీ శశిరేఖ మిమ్మల్ని ఎందుకు కాదన్నట్లు? తను చాలా బావుంటుందనుకోండి. ఆ అమ్మాయి అందానికి చిత్తయిపోయి మీరు కాళ్ళావేళ్ళా పడ్డారే అనుకోండి."

"ఇదిగో జానకీ? నేను ముందుగదిలో కూర్చుని పేపరు చదువుకుంటూ ఉంటాను గాని కాఫీ అయితే పట్టుకురా. లేకపోతే

ఒక పావుగంటలో ఆ మాట చెప్పి హోటలుకి పోతాను."

బలవంతాన నవ్వాపుకుంది జానకి "అయ్యయ్యో? అదేమిటండి! మీరు పాపం మనసుపడి పీటవేయమంటే నుంచో పెట్టేశాను? పాపం మీ శశిరేఖ అంటుంటే ఇలా చేసేదా?

ఆపిల్లకి పాపం మిమల్ని చేసుకోవాలనే ఉండేదట. "నాకూ మా బావని చేసుకుందామనే అనిపించేది అక్కయ్యా. పాపం నేనంటే పడి ఇదయిపోతాడు. కాని ఏం చేయను—కిష్కింధారాజ్యంలో నేను పరాయిదానిలా వుండిపోలేను. అది నాకిష్టం లేదు" అని నవ్వింది. ఒకరోజున

వెళ్ళిపోతున్న శేషగిరిని గబుక్కున చేయిచ్చుకుని ఆపింది జానకి. అతని రెండుబుజాలమీద చేతులువేసి నొక్కుతూ "ఆ అమ్మాయి అలా అనుకుంది మో నా అదృష్టం పండింది." అంది అతనికళ్ళలోకి చూస్తూ.

మాట్లాడకుండాకూర్చుండిపోయాడ శేషగిరి.

"ఇదుగోండి కాఫీ. అదివరంనాటి స్పెషల్-తాగించేదా?" అంటూ అతని దగ్గరగా కూర్చుని కప్పు నోటికందించింది.

ఆమెనే చూస్తూ తాగేసిన శేషగిరి "జానకీ, ఇప్పుడు పెద్దపెద్ద కవులు లేకపోవడం గొప్ప చిక్కు తెచ్చి పెట్టింది చూశావా! చంద్రుణ్ణి గురించి నిజం తెలిసిన తరువాత చూస్తూ చూస్తూ చంద్రునితో పోల్చలేము కదా! అయితే అలా పోల్చవలసిన ఇతరములయిన ఏవయినా లేకపోతే ఇప్పుడు నావంటి వాళ్ళకి ఏదిదారి"

నవ్వింది జానకి "శుక్రవదన అనండి"

ప్లూటో వదన, గురువదన .. ఇతర గ్రహాల్లో ఎవరయినా ఉంటే వాళ్ళ హాయిగా భూవదన అనుకోవచ్చు....కాఫీ కూడా చాలా బావుంది సుమా!"

"గ్లాసు కూడా బాగానే ఉంటుంది మనస్సులో ఉత్సాహం ఉంటే....అలా కాసేపు కూర్చోండి, క్షణంలో వంట చేస్తాను. ఊరుమీదికి మాత్రం పోకండి"

"ఆజ్ఞ, ఇక్కడే కూర్చుని పేపరు చదువుతాగాని నువ్వు వింటు వంట చేస్తూండు...." "ప్రత్యర్థి వర్గం మీద.... గారి విజయం!....కాలేజి భవనాని నిప్పెట్టి పోయిన [illegible]....ఆడవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు...." చూశావా జానకీ, పేపరు తెరుస్తే శవాలు రాలిపోతున్నాయండి బోంచి. కొన్ని రోజుల క్రితం పేపరంతా అప్పుల్లో నిండిఉండేది. భారత దేశపు ఫలానా మంత్రి ఫలానా దేశానికి అప్పు అడిగేందుకు వెళ్ళారనో, ఫలానా దేశంవారు అనుకున్న మేరకు అప్పు ఇవ్వలేకపోతున్నందున ఫలానా ప్రాజెక్టు వాయిదా పడిందనో ఉండేది.

ఇప్పుడు పరిస్థితి మారిపోయిందమ్మడూ వచ్చే దీపావళికి టపాకాయలు తయారు చేస్తారుట. రోడ్డునిండా బస్సులు. వాటికి సరిపడే కిరసనాయిలు డబ్బాలు ఉంచుతారుట, ఎవరికి కావలసినవి వారు అంటించి నవ్వొచ్చు "అని ఫెళ్ళున నవ్వాడు శేషగిరి,

జానకి నవ్వకుండా వంకాయలు తరిగి నీళ్ళలో వేస్తోంది. కాసేపు ఆ కార్యక్రమం శ్రద్ధగా చూస్తుండిపోయిన శేషగిరి "నవ్వకపోతే పోయావుగాని ఆవంకాయలు పోపులో వేయక చక్కగా వేయించు. జీలకర్ర బాగా వేయాలి .... ఏమిటి చెబుతున్నాను - అప్పులు. అల్లర్లు ఏది మంచి అనికదూ! పై దేశాలవాళ్ళు ఆశ్చర్యపడుతుంటారట్లే - ఏ మి టి డబ్బుల్లేవని మన్ని అప్పడిగే వాళ్ళు ఎంచక్కా బస్సులు తగలెట్టుకుంటుంటే మనకి ఒకటీ చేతకావడంలేదు, పిల్లవెధవలకి చూపిద్దామన్నా లేదాయె" అనటా అని. ఇప్పుడు అప్పులు అడిగేందుకువెడితే బహుశ అడుగుతారుకూడా - ఈ చేతో కోట్లు పట్టుకెళ్ళాడమూను ఆ చేత్తో తగలెట్టడమూను - అని....కనుక మనమిప్పుడు తేలిందెక్కడ అంటే "అప్పు తేగానే సరిపోదు, దాన్ని సద్వినియోగం చేయాలనే" పాయింటుమీద.

గభాలున కలిపింది జానకి "ఇవ్వగానే సరిపోదు. అది సద్వినియోగం అయిందీ లేందీ చూడవలెను అనికూడా"

"కరెక్ట్!"

"ఆపని చేయని వాళ్ళ డబ్బిచ్చి ఎదటివారిని పాడు చేయడమేను అని".

"కరెక్ట్" అని అంటంలోనే తన్నెక్కడికో లాక్కు-వెళ్ళి పోతుందన్న విషయం గ్రహించి జాగరూకుడయాడు శేషగిరి.

కాసేపు మాట్లాడకుండే కూర్చుని "అవును, మనకి ఎంత అప్పుందంటారు?" అనడిగింది జానకి.

"ఛ, ఛ మనకి అప్పేమిటి జానకీ! సంవత్సరానికి ఇరవయ్యువేల ఆదాయమూ..

"ష్"

చిరాకేసింది శేషగిరికి. తన ఆదాయం, దాని తరువాత ఆర్థికంగా తను ఏ స్థాయిలో నున్నది, ఆ తరువాత అదృష్టంలో ఎలా కొద్దిమంది మాత్రమే తనకి సాటి అయినదీ వరుసగా చెప్పడం అతనికలవాటు. ఆ పైన అదృష్టం' ఏరూపంలో తన కెదురుగా కూర్చుని ఉన్నదీ చెప్పడం కూడా అతనికి మామూలు అంతటి ప్రవాహానికి అడ్డం పడింది కనుకనే అతనికి చిరాకేసింది.

"సినిమాహాల్లోలా ఏమిటి 'ష్' అంటావు?" అనడిగాడు,

"మనకి రావలసిన బాకీలని అర్థం."

"ఏదోలెద్దూ పాపం. అవసరం ఉండడంవలన తీసుకుంటారు."

జానక్కి నవ్వొచ్చింది "పోతపాల పిల్లలకి చాటుగా పోస్తారుటలెండి పాలు-లేకపోతే దిష్టి తగులుతుందని."

"దిష్టి అనకూడదమ్మడూ 'దృష్టి' అనాలి."

"దృష్టి త్రగలడం అని కూడా అనాలా?"

"కానీ జానకీ, అమెరికావాళ్ళు మనకి అప్పు ఇస్తున్నారు, అలా ఇవ్వకుండా ఉండాలన్నా ఉండలేరు తెలుసా? ఆ డబ్బంతా గోతులు తీసి...."

"గురూ!"

"గురూ కాదు జానకీ, గోతులు—పిట్స్."

"గురూ!"

"వ్హాట్?"

"వ్హాటూలేదు, బల్బూలేదు. మీ ప్రథమ శిష్యుడు వచ్చాడు. ఆదివారంగా - ముగ్గుమీద కూర్చునేందుకు! రెండు బాంకుల డబ్బు...."

అంత ఖంగారులోనూ జానకి తెలివికి ముచ్చటేసింది శేషగిరికి, "ఎన్ని విషయాలు నేర్చుకున్నావు జానీ, ఒక్క నిమి

షంలో వాడికిచ్చేసి వస్తానుండు."

గభాలున రెక్కుచ్చుకుని ఆపింది జానకి. వీల్లేదనేగా ఇందాకటినుంచి చెబుతున్నది."

"అదేమిటి జానకి. పాపం ఏదో అవసరం ఉండి వచ్చాడు."

"వాడి బొంద. పేకాటకేగా మరేం ఫరవాలేదు...."

"తప్పు జానకీ. మనం బస్సు తగలెడుతున్నామనీ, రైళ్ళు కూల్చేస్తున్నామనీ తెలిసికూడా...."

"ష్"

మళ్ళీ చిరాకేసింది శేషగిరికి ఏమిటి అస్తమానం కాకుల్ని తోలినట్టు" అన్నాడు.

"పిలిచారా గురూ." అన్నాడు బయట నున్న శిష్యుడు.

"కాకుల పేరెత్తితే వీడు ఓ నంటా డేమిటి?"

"వస్తున్నా గురూ" అంటూనే లోపలికొచ్చి "నమస్కారం చెల్లమ్మగారూ" అవి పవినయంగా నమస్కారం పెట్టి మోకాళ్ళమీద గొంతు కూర్చున్నాడు లోకనాథం.

భార్య ఎదురుగానే అప్పు అడిగేస్తాడే మోనవి భయంవేసింది శేషగిరికి 'ఎక్కడేమిటి?.... కాసేపాగి వస్తాగాని నువ్వు పద" అన్నాడు అసహనంగా.

పవినయంగానే నవ్వాడు లోకనాథం. "చెల్లెమ్మగారు చీవాట్లేసినప్పటినుంచి ముక్కలుచ్చుకోవడం మానేశాగా"

"ముక్కలు పుచ్చుకునేందుకు పనిషిని పెట్టారేమిటి!" అని నవ్వి "మా వరదలు బావుందా?" అనడిగింది జానకి.

"కరెక్ట్ చెల్లమ్మగారూ, అందుకనే వచ్చాను. మా ఆవిడ నీళ్ళోసుకుంది."

ఫకాలున నవ్వేసింది జానకి. శేషగిరి కూడా నవ్వాడు "ఓరి నీదుంపతెగా ఇదేదో మొదటిసారయినట్టు చెప్పొచ్చావేమిటిరా!"

తెల్లబోయాడు లోకనాథం. అంతలోనే నవ్వేసి నీళ్ళోసుకోవడం కాదు గురూ, పురుడోసుకుంది."

"ఎప్పుడూ? ఏంపిల్ల?" అడిగాడు శేషగిరి.


"అబ్బబ్బ పురుడోసుకోవడం కాదు గురూ, పోసుకోబోతోంది ఐమీన్ నెప్పులొస్తున్నాయి .... అదమ్మా సంగతి. ఇదివరకటి అన్నిటికి పీడిచేతి మీదుగా తీసుకెళ్ళి డబ్బు అచ్చొచ్చింది. ఈసారి కూడా...." హఠాత్తుగా అనుమానం వచ్చింది జానకికి. "అవునండి, పీళ్ళావిడ మొన్న మనకి అగపడిందికదూ...."

"ఒహో అలాగా, ఏం గురూ, చెప్పు నివ్వు-మళ్ళా అవతల డాక్టరు"....

"..చాలా సేపు మాట్లాడిందికూడా. ఇలాగని ఒక్కమాట కూడా చెప్పలేదే!...."

"సిగ్గుపడుతుందిలే చెల్లమ్మా! చాలా సిగ్గులేదానికి నాక్కూడా నిన్ననే చెప్పింది ఐమీన్ మొన్న...."

శేషగిరి గభాలున లేచాడు. "నీ బొంద



గానిఇటురా" అంటూ లోకనాథాన్ని అవతలికి లాక్కెళ్ళాడు.

కాసేపు తర్వాత "సుబ్బారావుగారింట్లోనే. తెలుసుగా" అంటూ వెళ్ళిపోయాడు లోకనాథం.

"సుబ్బారావంటావేమిటి?" అడిగింది జానకి.

"అహ మరేంలేదు. డాక్టరు సుబ్బారావు లేడూ. ఆయనట!"

"పురుటి మగ డాక్టరా!"

"అదే తెద్దూగోల! సుశీలయుంటుంది తప్పుచెప్పి వుంటాడు"

"మీరింక కూర్చోండి"

బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు శేషగిరి.

"అతను డబ్బుచ్చుకున్నది ఎందుకో మీకు చెప్పాడు కదూ" సూటిగా చూస్తూ అడిగింది."

"అవును."

"ఎందుకుట?"

"నువ్వు అనుకున్నదే!"

"అందుకే నా కసహ్యం. ఆదివారం పూట కాసేపు ఆడి తగలేసేందుకు ఇన్ని అబద్ధాలు.... పెళ్ళాం పురుడుట పైగా!"

"నిజం చెబుతే ఇవ్వనిస్తావా?"

"పీళ్ళందరినీ మీరే చెడకొడుతున్నారు. మనం ఏమయినా బాంకు తెరిచావేమిటండి వీరందరికి ఇవ్వడానికి?

"అప్పుగానే కదే జానకీ! ఒక్కటి చూడు పూర్వకాలం శిభి, బలి మరింకా వాడెవడు...."

"దధీచి"

"ఆ వాడు-వీళ్ళంతా ఎందుకు చిరస్థాయిగా ఉండే పేరు సంపాయించారంటావు. దానంచేసి. మరీనాడు 'దానం చేసేంత డబ్బులూ లేవు. చేయగల తెగింపూ అవసరమూ కూడా లేవు. అప్పుఇస్తే ఊరికేఇచ్చినంత ఆనందపడుతున్నారుజనం. మనదగ్గిర ఉందిగనుక ఇస్తున్నాం."

"బాగానేవుంది. అయితే వీళ్ళలో నిజంగా అవసరం ఉండి తీసుకునే వారెందరు?.... అసలు ఒక్కమాట- నిజంగా మనకి అవసరంవస్తే వీళ్ళెవరయినా పైస ఇస్తారంటారా?"

ఫెళ్ళున నవ్వేశాడు శేషగిరి "అదేమిటమ్మలూ, ఇన్నిసార్లు మనదగ్గరుచ్చుకున్నవాళ్ళు మనకే అవసరమైతే తలలు తాకట్టు పెట్టయినా తెచ్చిఇస్తారు"

"నమ్మకంలేదు."

"నాకుందిగా!....అన్నంలోకి ఏంచేయబోతున్నావు? సారి, పదార్థం పూర్తవుతేగాని నీకూ తెలియదుగా దానికే పేరుపెట్టేదీను"

"వెధవజోకులు మానండి. మీరు .... అవసరం వచ్చి అడిగినా ఎవ్వరూ ఇవ్వరంటాను. అసలా మాత్రం పరపతే వీళ్ళకుంటే ప్రతినెల మీదగ్గరే ఎందుకు పుచ్చుకుంటారు.?"

"ఏమిటి జానకీ సోది?"

"సోది కాదు. పందెం కాస్తున్నాను. మీరు సాయంత్రంలోగా అప్పుగా ఒక్క-

వందరూపాయలు తేవాలి."

"పూర్ గర్. ఇందాక లోకనా ?ం ఉండగానే చెప్పలేకపోయవు ఈ మాట .కాలు కదపకుండానే ?ంచులతో తెప్పించేవాడిని!"

"చీట్లపేకలా?"

"చీట్లాట ఆడేవాళ్ళనందరినీ అలా తీసేయకు జానకీ, అసలు నన్నడిగితే డబ్బుని ధారాళంగా ఖర్చుచెయాలన్నా, సంపాయించాలన్నా. చీట్లపేక ఆడాలంటాను. డబ్బుపట్ల విశాల దృకధం వస్తుంది మనిషికి..... బైదిబై మనిద్దరం ఆడదామా ఈ రోజు"

"మాట మార్చకండి. సాయంత్రం లోపల వందరూపాయలు సంపాదించగలరా లేకపోతే ఓడిపోయానని ఒప్పుకుంటారా?"

శేషగిరి అహం దెబ్బతింది. "ఏమిటోయ్ మరీ పందెపుకోడిలా మీది కి దికి వస్తున్నావు?" వంద - నేనలావెళ్ళి ?క్షా వాడినడుగుతే ఇస్తాడు"

వాడిచ్చినలసిందేగాని మీ ఫ్రెండ్స్ ఇవ్వరన్నమాట!"

"గభాలున లేచాడు" ఎంత పందె ?.. ప్స్, అయినా ఆడపిల్లతో పందెం ఏమిటిలే!"

"మరేం ఫరవాలేదు. రేపు పండక్కి నాకు కొనబోయే చీర పందెం!"

నవ్వాడు శేషగిరి "అంటే పండగ నాడన్నలు చీర కట్టుకోనంటావు. పండగ స్పెషల్!"

"ఛీ.. కొత్త చీర కట్టుకోనన్నాను. అంతే!"

"ఒక్క పావుగంట అలా తిరిగి నా వెంట పట్టుకొస్తారు జనం వందరూ వేలూను!"

"ఒక్క షరతు"

"ఏమిటో, నువ్వూ వస్తావా వెంట"

"అదికాదు. మీరు అప్పు అడగబోయే మనిషితో ఈ కథంతా చెప్పకూడదు. మా ఆవిడతో పందెం వేశాను కనుక, ఇప్పుడు నువ్వు ఇవ్వకపోతే నా పరువు పోతుంది కనుక అంటూ చదవకూడదు."

"జేబులో చేయిపెట్టి ఎత్తుకొచ్చేయమంటావా?"

"ష్....కేవలం మీకు అవసరం కనుక డబ్బు అడుగుతున్నట్లు అడగాలి. త్వరలో ఇస్తాననే చెప్పాలి తప్ప ఒక్క పావు గంటలో నీడబ్బు నీ జేబులో ఉంటుందనకూడదు. క్లుప్తంగా చెప్పాలంటే నిజంగా డబ్బు అవసరం ఉండి అప్పు అడిగేవాడిలానే అడగాలి, తెలిసిందా?"

"తెలిసింది" అని జానకీ అటువంటి వాడి ముఖం ఎలా ఉంటుందంటావు?"

"రోజూ, ముఖ్యంగా ఆదివారంనాడు మీదగ్గరకు వచ్చే జనం, వాళ్ళముఖంలా వుంటుంది."

"అయితే ఉదాహరణకి 'మా ఆవిడ పురుడోసుకోబోతున్నది' అని కూడా చెప్పాలా?"

"ఒళ్ళు పొగరెత్తిన మాటలన్నీను:"

"తప్పు జానకీ, పతిదేముడివి అంత లేసి మాటలంటే కళ్ళుపోవును."

"కళ్ళు ఉండగానే మీ జేబులో ఎంత డబ్బు వేసుకువెడుతున్నారో చూడనివ్వండి - పందెమన్నాక పందెమేమరి!" అని అతని జేబులన్నీ వెతికి ఒక్క ఇరవయి మాత్రం ఒళ్ళి జేబులో పడేసి "అది మీ దారి ఖర్చుకి!" అంది.

"కావాలంటే ఆ ఇరవయి కూడా తీసేయ్!"

"ఉండనివ్వండి. ఇంక వేటకి బయలు దేరండి"

రోడ్డుమీద పడ్డాడన్న మాటేగాని శేషగిరికి ఆలోచనలు పోవటంలేదు. అసలు అనుభవంలేని ఈ పనిని సక్రమంగా నెగ్గుకు రావటమెలాగా అని ఆలోచించుకుంటూ హోటలుముందు కొచ్చిఆగాడు.

"హలోగురూ! ఇందాకనుంచి నిలబడి ఉన్నాను. కాఫీ కంపెనీలేక. దా. దా" అంటూ ఆహ్వానించాడు శంకరం.

శేషగిరికి ప్రాణం లేచివచ్చినట్లయింది. ఎంతో బరువు దించినట్లయింది శంకరాన్ని చూడగానే. అతను వేసుకున్న టెరిలీన్ షర్టు, దాన్ని ?కలంచుకుని అదే ?రహా ప్యాంటు, పళ్ళనా అందంగా మెరుస్తున్న పాదరక్షలు అన్నీ కట్టకట్టుకుని శేషగిరి వీపుతట్టాయి.

"భోజనాల వేళవుతుంటే ఇంకా హోటలుదగ్గరున్నా వేమిటిరా శంకరం? ఏమిటి కథ-సంటరి జీవితమా."

"అంత అదృష్టమా గురూ, పనుండే బయల్దేరాను."

హోటలు ప్రొప్రయిటరు నమస్కారం అందుకుని వెళ్ళి కూర్చున్నారు. జానకి దగ్గర ధైర్యంగా మాట్లాడేసినా శేషగిరికి బెరుగ్గానే ఉంది-విషయం ఎలా కదపాలా అని! ధైర్యం పుంజుకునేందుకు తనే స్వీటు ఆర్డరిచ్చి ఆ పైన అట్టు పేల్పించి. రెంటిని కలిపేందుకు కాఫీ పోయించాడు.

ఒక పది మార్చి బిల్లు చెల్లించి బయట కొచ్చి సిగరెట్టు ఒకటి శంకరానికిచ్చి తనొకటి వెలిగించాడు. పొగ గట్టిగా పీల్చి వదిలేసరికి ధైర్యం వచ్చేసింది శేషగిరికి ''చూడరా రేయ్ శంకరం, మార్కెట్లు టైటుగాఉంది చేతికి అందవలసినవి....'

మధ్యలోనే అందుకున్నాడు శంకరం. "సరిగా అదేమాటే అనబోతున్నాను గురో, యమ టైట్ గా ఉందనుకో. గత అర ఘంటగా ఎందుకు ఇక్కడ నిలబడ్డాననుకున్నావు? మనవాడెవడయినా అగపడతాడేమోనని! దేముడల్లే నువ్వొచ్చావు. రాకపోతేనేనే వచ్చే వాడిననుకో!....ఇందాక మార్చిన పదిలో ఒక అయిదును, నీ జేబు లోంచి తళతళ మెరుస్తున్న పదీనువాకిచ్చావంటే.' అంటూనే ఒడుపుగా జేబులోంచి తీసేసి "సాయంత్రం అగపడుతాను గురూ! మరేంలేదు-మా మరదలూ దాని మొగుడూ వచ్చారు. సినిమాకి తీసుకెళ్ళాలి వాళ్ళని-దేముడల్లే-"వెళ్ళిపోయాడు.

దేముడికి కోపం వచ్చింది. నిజంగా అవసరం వస్తే ఇంతేకదా తన గతి అని! అంతలోనే పౌరుషం వచ్చింది. కాసేపు అటూ ఇటూ చూశాడు. ఏంచేయాలో తోచలేదు. టైము చూసుకున్నాడు" అయ్యబాబోయ్. ఈపాటికి హాయిగా జానకితో కబుర్లు చెబుతుండ వచ్చుననుకున్నాడు ఇంకా అసలు ధన దర్శనమే కాలేదే!"

ధనదర్శనం కాకపోయినా ధర్మపాదం దర్శనం అయింది.

"ఏందబ్బా శేషగిరి, ఇక్కడ వేసినావు బీటు. స్కూటరు ఎక్కరాదు. మనోళ్ళు ఈ దినం నిండుగా పార్టీ పెట్టినారులే! ఫారిన్ వ్యవ్వారంలె అంతా!

"రారాదూ" అన్నాడు కాళ్ళు నే కాన్చి ధర్మపాదం.

ఏనాడో అరవ ప్రాంతం నుంచి దిగబడి కాలం ఖర్మం కలిసిరాగా ఓ పెద్ద మేడా, స్కూటరూ, బంగారు పళ్ళూ సంపాయించుకుని అరవ భార్యతోబాటు ఒక తెలుగు పిల్లను కూడా మేనేజ్ చేసుకుంటూ కాలం గడుపుతున్నవాడు ధర్మలింగం.

శేషగిరికి క్లబ్బులో మంచి మిత్రుడు.

అతని సంగతి తెలిసిఉండటంవలన కాసేపు తటపటాయించినా తెగించి అడిగేశాడు "ఇలా బజారులోనే తిరుగుతుండగా అవసరం వచ్చిందయ్యా లింగం. ఇంటికి వెళ్ళే టైములేదు. ఏమయినా సర్దగలవా?

పెళ్ళున నవ్వాడు ధర్మలింగం. తరువాత స్కూటరు మీంచిలేచి శేషగిరి భుజం మీద ఫెళ ఫెళ కొట్టి మళ్ళీ నవ్వుతున్నాడు. "భలేవాడివయ్యా సామీ నువ్వు! బాగా వసకూతిందిలే ఈ దినం మనకి. అడక్క అడక్క నీ కడగడమును. అడిగింది ఈ ధర్మలింగాన్ని!" అని మళ్ళీ నవ్వి "నీకు తెలుసుకదయ్యా శేషగిరీ. మన అయ్యకి 'ఒప్పు ఇవ్వను' అని ప్రమాణం చేస్తేనే ఆయన శాంతిగా పోయిండీని.. నా వెంటరా, నీ ఖుషీకి ఖర్చంతా నే పెడతా"

"సారి, ధర్మలింగం, మప్పిపోకూను"

"దాన్దేముందిలే బ్రదర్, ఇంకొకమరి పోదాం"

"లేదులే, నాకొంచెం పనుంది. మనవాళ్ళెవరయినా సర్దుతారేమో చూస్తా లేకపోతే మా ఇంటికిపోవాలి. ఇంట్లో డబ్బుంటేలే."

"ఉంతదూ మరి - నాకు తెలియదేమటయ్యా ఏ సంగతి! నస్తామరి - నానంటి విగా!" లుంగి బావుటాలా ఎగురుతుండగా విష్కర్మించాడు ధర్మలింగం.

"డామిట్, జాతకం బావుంటలేదు. అయినా ఈ జానకికి ఇదేం బుద్ధి? పూర్వకాలంలో ఆ సీత మాయ లేడిని అడిగినట్టు.... అన్నట్టు దీపిపేరూ అదేగా అనుకుని ఒక్కసారి పిల్చు లాల్చీ రెండు అంచులు పట్టుకుని దులిపాడు గట్టిగా. గ్లాస్కో పంచ అంచుతో నల్లకళ్ళజోడును శుభ్రంగా తుడిచాడు. సిగరెట్టు ముట్టించి నేరుగా సుబ్బారావింటికేసి నడిచాడు

"ఏమయినాసరే ఒక వందకాదు మన వేరవతికి ..డయినా కళ్ళచూడాలి."

అతను సుబ్బారావింటికి బయలుదేరిన కారణం కూడా అదే. ఆదివారం వాడు అతనింట్లో ఇసుకవేస్తే కిందరాలదు.

తలుపు కొట్టాడు శేషగిరి. "శేషగిరినిరా తలుపుతీయండి" అన్నాడు.

లోపలనుంచి గొల్లునవ్వులు, చప్పట్లు, ఈలలు పాటిని వినబడి సర్దుకున్నాయి "శేషు వచ్చేశాడురోయ్. ఇక ఎవ్వర్నీ అడుక్కోడు అంతా కాష్ కావలసినవాళ్ళు వాడిదగ్గరే తీసుకోండి" అంటూ సుబ్బారావు తలుపు తెరిచాడు.

ఒక పెద్ద మేఘం మీదు కొచ్చినట్లయింది శేషగిరికి. ఆ మబ్బుల్లోంచి లీలగా సుబ్బారావు ముఖం అగపడింది అతనికి.

"మీకు పనిగా, ఎన్ని సిగిరెట్లు కాల్చారురా - ఊపిరాడక ఛస్తాను మధ్య మధ్య అలుపులు తీసుకోకపోతే!"

"కళ్ళు మంటలెత్తి పోతున్నాయనుకో! మాటినీ సినిమాకివెళ్ళినట్లుంది ....నువ్వావస్తున్నావని చెప్పాడు. అందుకని నువ్వు చ్చేలోపునా ఎవరి సిగిరెట్లు వారు పూర్తి చేసుకుంటున్నారు. ఇకమీదట నీ దగ్గరెటూ ఉంటాయి! అని వాళ్ల ధైర్యం. లోపలికిరా"

"శేషూ! నువ్వు కొంచెం బయటికిరా పనుంది" అని ఓడు మూలకి తీసుకెళ్ళి "ఒకవంద కావాలిరా అర్జంటుగా. కారణం అడక్కు... ఇంతే" అన్నాడు.

తెల్లబోయాడు సుబ్బారావు. అదేమిటిరా నువ్వు...నన్ను....అడగటమా! ఫస్టు రాగానే నీకు కావలసిన దంతా ఇచ్చేస్తానుగా ఇప్పుడు నా ఖర్చులో అడుగుతే ఎలాగా?'

దిగాలుపడింది శేషగిరికి." ఇప్పుడంతా ఎవరున్నారేమ్? నుంచున్న పళాన నాకో వంద కావాలి. తలతాకట్టుపెట్టి తేగలవా?"

"నువ్వు నీ పట్టానుగా."

"మరి హాని లోపలింరా ఎవరున్నారు?"

"లోకనాథం, కేశవరావు, ప్రసాదం, హరి...."

"అహా, లోకనాధంగాడు పొద్దున్నే దర్శనం ఇచ్చాడుగాని హరిని పిలు."

బ్రతుకుజీవుడా అనుకుని లోపలకు పరుగెత్తాడు సుబ్బారావు.

"ఏమండోయ్!.... ఇదిగో.... మిమ్మల్నే మీ హీరోయిన్ మళ్ళీ పెళ్ళి చేసుకుందట!" అంటూ దర్శకుడితో చెప్పింది ఆయన భార్య ఆయాసంగా పరుగెత్తుకుంటూ వచ్చి.

"ఎంతసేపైంది?" అన్నాడు సునాయాసంగా.

"అదేమిటండీ - మొన్నరాత్రి."

"మొన్నరాత్రా?... అయితే నిన్న రాత్రి మళ్ళీ రీటేక్ చేసివుంటుందిలే."

— స్వామి చిత్రానంద.

శేషగిరికి నిస్పృహా, దాంతోపాటు ఒక్కకోపం కలుగుతున్నాయి. "లాభం లేదు. నియమంకొద్దిగా తప్పకపోతే మాట దక్కేట్టులేదు" అనుకున్నాడు.

అంతలోనే హరి వచ్చాడు. "పిలిచావులా శేషూ?" అంటూ.

"చిన్న ఇరకాటంలో పడ్డానురా హరి. ఇంటికి వెళ్ళకుండా నుంచున్న పళంగా నన్నొక వంద అప్పు పుట్టించమన్నాడు ఒక ఫ్రెండు పందెమన్నమాట. కొందరినడిగి అప్పుడే ఫెయిలయ్యాను. ఆట్టే టైములేదు."

కాసేపు ఆలోచనలో పడ్డాడు హరి.

"లాభంలేదురా హరి. నీ దగ్గర బాకీ వసూలుకి కాదు నేనడిగేది. తెచ్చివ్వాలి నువ్వు కాదన కూడదు."

"అల్ రైట్, ఇప్పుడే వస్తానుండు."

"నా కోసమని చెప్పకూడదు ఎవ్వరికీను.... ఈ లోపల నిబయలు నేనాడుతుంటాను"

వచ్చినపని మప్పిపోయేవేళకి వచ్చాడు హరి.

"సారీరా శేషూ, చాలాసేపు పట్టింది. గంటదాటినట్టుంది."

"అంత సేపయిందా, తెలియనేలేదు, సుమా!.... తెచ్చావా?'

"తెచ్చేనుగాని అడిగిన మొత్తం దొరకలా. ఇదిగో ఏడుపదులు"

"అదేమిట్రా కొంపముంచావు ఇప్పుడు టేబుల్‌దగ్గరే ఇరవయి ఇవ్వాలి నేను. ఇక మిగిలేవి ఏభయ్యా?" ఒళ్ళు మండి

పోయింది, శేషగిరి "సరే ప్రసాదాన్నిటు పిలువ్''

"టేబుల్ దగ్గరనుంచి లేవవంటే ఏడుస్తాడు"

"ఏడివాడు రమ్మను. అవతల నాకొంప లంటుకుంటున్నాయి. క్విక్!'

కాసేపట్లో ప్రసాదరావు వచ్చాడు. వస్తూనే విసుగ్గా' "ఏమిట్రా శేషగిరి, జనాన్ని చావకొట్టుస్తున్నావు ఒకరిపాక ఒకరికి పిలుపులొస్తున్నాయి!

"మనమిప్పుడుమీ ఇంటికిపెడుతున్నాం"

"ఎందుకుట అంతఅభిమానం?'

''నాకు అర్జంటుగా నువ్వు వంద రూపాయలు సంపాయించి పెట్టాలి లేకుంటే గత ఆరు నెలలుగా తీర్చకుండా ఉండి పోయినదంతా పైసలతోసహా లెక్కకడతాను, అదీ ఇవ్వనన్నావంటే జీవితంలో నాకు నీ ముఖం చూపించకు. అంతే,'

తెల్లబోయాడు ప్రసాదం. "అదేమిటి బ్రదర్, అంత ఖచ్చితంగా మాట్లాడతావు. ఏదో అవసరం ఉండి తీసుకుంటాం గాని సరదాకా?"

"అగపడుతూనే ఉందిగా మీ అవసరాలు! అన్నేసి సిగరెట్లూ, కాఫీలా, చీట్లాటలా ఛ. ఛ.''

'సర్లే. ఇంతకీ ఏమిటంటావు ?'

"నాకు నువ్వు వంద రూపాయలు తెచ్చి పెట్టాలి. అవతల నేనొక పెద్దమనిషితో పందెం కాశాను. బజారులో నా పరపతి చూపిస్తానని!....నా పేరు బయటకు రాకూడదు. పద-అరగంట టైము''

"ఆకుతూండునే వెళ్ళొస్తాను."

"అదొక ఆముదం ఎందుకు? మీ ఇంటిదగ్గరే కూర్చుంటాను.''

"వద్దులే-మన హోటల్లో కూర్చుని ఉండు.''

సైకిలేసుకుని రివ్వున వెళ్ళిపోయాడు ప్రసాదం.

హోటల్లో వేడిగా ఆవిర్లులేచే, ఇడ్లీలు అయ్యగారికోసం ప్రత్యేకం అయిననేతిపెసరట్టు, అల్లంపచ్చడితో గారెలు వగయిరా, సీరియల్ పూర్తయేసరికివచ్చి వాలాడు ప్రసాదం,

"ఇదుగో బ్రదర్, వంద! పది పదులు "అన్నాడు వస్తూనే' శేషగిరి ప్రసన్నుడయాడు.

"ఒరేయ్ నువ్వురా స్నేహితుడంటే! కూర్చోరా డబ్బీ—నాయనా కుర్రవాడూ ఇటురా. నాకు జరిగిన వడ్డనంతా అయ్యగారిక్కూడా ఇనిచ్చి బిల్లు నా పద్దులో రాయమను. మీ నలమహారాజుని. ఉంటానురా ప్రసాదం. అన్నాడు ఆనందంగా.

"అడ్డమైన మాటలూ అన్నావు గుర్తుందా?"

జాలిపడ్డాడు శేషగిరి. మంచి వేడి మీదున్నానులేపే ఏమనుకోకు....నాలుగిక్లీలు, జోడు పెసరట్లు పార్సెలు కట్టించుకునివె?

"అన్నిమాటలని ఏమీ అనుకోవద్దంటే ఎలాగురా! అర్థంఅయింది శేషగిరికి. ఎంత కావాలంటావు?

"ఒక్క ఇరవయి"

సరే తీసుకువచ్చిన వారందరికి పెట్టించక వద్దురాయి చిపో! రిక్షాలోంచి దిగాడు ఇంటిముందు సరిగా వంటింటి దగ్గరకు వెళ్ళి "జానకీ" అన్నాడు ఆప్యాయంగా.

మునిపంటితో పెదిమని నొక్కిపడుతూ వచ్చింది. జానకి. ఏమిటన్నట్లు చూసింది కూడా!

"మనుష్యుల్ని స్నేహితుల్ని తక్కువ అంచనా వేయవద్దని చాలాసార్లు చెప్పినా నీకు బుద్ధిలేదు కదా జానీ. ఇదిగో ఇదిచ్చి ఇంకా కావాలా అని కాళ్ళా వేళ్ళా పడ్డాడు ఒక ఫ్రండు."

అతని చేతిలోంచి నోట్లు అందుకుని కాసేపు పరిశీలనగా చూసి "మిగిలినవి ఏవి" అంది జానకి.

''మిగిలినవా!''

"అదేనండి. హరిగారిస్తానన్న వందలో ఏభయి చేరాయి. ప్రసాదరావుగారి వందలో ఎనభయి చేరాయి. మిగిలినవేవంటున్నాను!

"వ్వాట్?'

"గావుకేక పెట్టకండి, సమాధానం కావాలినాకు''

ఆశ్చర్యంగా చూశాడామెని, "నీకెలా తెలుసు జానకీ"

"ఇదుగో ఈ అయిదుపదులు హరిగారి ద్వారా మీకు చేరినవి, ఈ ఎనిమిది ప్రసాదరావుగారి ద్వారా. '' విడదీసి వేరువేరుగా ఇచ్చింది. కుదేలయిపోయాడు శేషగిరి పీట వేసుక్కూర్చుని ''విషయం ఏమిటి జానకీ" అన్నాడు శిష్యుడి ముఖంపెట్టి.

''మీరుట్టి అమాయకులండి! ముందీ కాఫీ తాగండి. తాగుతూ వినండి" అని చెప్పసాగింది, ''హరిగారి భార్య రమామణి రిక్షామీద హడావుడిగా వచ్చి "అర్జంటుగా ఎవరి పరువో కాపాడాలట ఒక వంద ఇవ్వు జానకీ" అంది. నాకు అర్ధంఅయింది. చాటుగా గుర్తులు పెట్టి వంద ఇచ్చాను. ఇక మీరు వచ్చేస్తారనుకొన్నాను,

అయితే మరో పావుగంటలో ప్రసాదరావుగారి భార్య పార్వతివచ్చింది. ''పరువులు పోతున్నాయట జానకి గారు అంటూ మొదలైంది, సరే. మరో వంద మీద మరో గుర్తులు పెట్టి ఆవిడకిచ్చాను,

ఇంతసేపటికి దొరగారే దిగారు. అదీ కథ!''

''హారినీ హారినీ దొంగ వెధవలు''

"కాఫీ తాగండి స్వామీ ముందు" అంటూ కాఫిగ్లాసు అందిచ్చింది చేతికి.

''ఉహూ'' అంటూ మూతి ముందుకు జరిపాడు,

జానకి అందించిన కాఫీ తాసుతూ "ఎంత బావుంది జానకీ కాఫీ'' అన్నాడు.

''గురూ, మన వాళ్ళంతా సినిమాకి టిక్కెట్లు తెమ్మన్నారు మరిడబ్బులిస్తావా" అంటూ బయట నిలబడి కేకేశాడు లోకనాథం.

ఏడిశావ్, నాదగ్గర డబ్బుల్లేవు"

'ఉన్నాయటగా హరి, ప్రసాదం చెప్పారు, చప్పునిచ్చేయి మరి బుకింగ్ టైమయిపోతోంది'

జానకి వంక చూశాడు శేషగిరి నిస్సహాయంగా.

"ఇచ్చేయండి పాపం!" అంది జానకి నవ్వుతూ.

□●□